www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 2, జూన్ 2024 పేజీలు : 4

## టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర మహాసభల వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి..

**ఖమ్మం /తల్లాడ ( అక్షరంన్యూస్):** టి యు డబ్ల్యు జే ఐ జేయు రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా రూపొందించిన వెబ్సైట్ను రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ రెవిన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈనెల 18 , 19.20 వ తేదీల్లో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్రము మూడవ మహాసభలు ఖమ్మంలో అట్టహాసంగా జరగనున్నాయి.



2లో..

# ఉపాధిలో అవినీతి ఆగేనా..?

- బోగస్ మస్టర్లతో రూ.లక్షలు స్వాహా
- అయినా రికవరీ జోలికెళ్ళని అధికారులు
- వాటాలు పంచుకుంటున్న ఎఫ్‌ఏలు, టీఏలు, అధికారులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- గార్ల మండల వ్యాప్తంగా ఉపాధి పనులను పరిశీలించాలి
- అవినీతి అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి



2లో..

పేదలకు ఉపాధి పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవచ్చిన ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు ఉపాధి వనరుగా మారింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, అధికారులు కలిసి ఉపాధి పేరుతో లక్షల రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెదప్రజలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అవినీతి, అక్రమాలు ఆగడం లేదని చర్చించుకుంటున్నారు. ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు రికార్థుల నమోదులో అలసత్వం వహించడం, కూలీలకు కూలి చెల్లింపులో జాప్యం వహించడం, హరిత హారంలో నాటిన మొక్కల సంరక్షనపై నిర్లక్ష్యం వహిస్తున్నప్పటికి జిల్లా స్థాయి అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన వారికీ మండల అధికారులు వత్తాసు పలుకుతున్నారని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతియేటా ఉపాధిహామీ పథకంలో అవినీతిని అరికట్టెందుకు సామాజిక తనిఖీలు జరిపి, ప్రజావేదికల ద్వారా అవినీతి బయటపెట్టిన ప్రయోజనం లేకుండపోతుందని విమర్శలు వస్తున్నాయి.

మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్

## 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం



- రూ.15 లక్షల బీటీ త్రీ నకిలీ పత్తి విత్తనాలు పట్టుకొన్న సిపి టాస్క్ ఫోర్స్ పోలీసులు
- నిందితుల అరెస్ట్

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** కల్తీ నకిలీ విత్తనాలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉక్కు పాదం మోపుతోంది వరుసగా దాడులు చేస్తూ నకిలీ విత్తనాల అమ్ముతున్న వారిని అరెస్టు చేసి పెద్ద ఎత్తున నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకుని రైతులకు మేలు చేస్తుంది. కల్తి, నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలవడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందని దానిలో బాగంగా రామగుండం పోలీస్ కమీషనరెట్ మంచిర్యాల జోన్ నేన్నాల్ మండలం బొప్పారం గ్రామం లో ని కర్నకొండ చంద్రశేఖర్ తన ఇంటి ఆవరణలో నిషేధిత (బిటి-3) నకిలీ పత్తి విత్తనాలు అక్రమ నిల్వ చేసి అమాయక రైతులకు మాయమాటలు చెప్పి అమ్ముతున్నడనే నమ్మదగిన సమాచారం

మిగతా2 లో..

# బాబోయ్ కల్తీనూనే.. !

- పశువుల కొవ్వుతో నూనె తయారు
- కరువైన అధికారుల నిఘా



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/అక్షరం న్యూస్:** మండల పరిధిలో జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణంలో పశువుల కొవ్వుతో కల్తీ నూనె తయారు చేసి అయిజ,ఎమ్మిగనూరు,గద్వాల తదితర ప్రాంతాలకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు విక్రయిస్తున్నారనే సమాచారం కలకలం రేపుతుంది. వివరాలలోకి వెళితే. పట్టణంలోని దళిత కాలనీ శివారులో కొందరు వ్యక్తులు ఎద్దు కొవ్వు, ఎముకలతో నూనె తయారు చేసి పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా తక్కువ ధరకు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు, ఇతర వ్యాపారాలకు ఇష్టం వచ్చినట్లు తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. తాజాగా శుక్రవారం ఎస్సీ కాలనీలో

మిగతా2 లో..

# కూలిన భవనం !



- నాణ్యత ప్రమాణాలు పాటించని ఆర్ఆర్ కన్స్ట్రక్షన్
- మీడియా ప్రతినిధులపై దురుసుగా ప్రవర్తించిన ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ నిర్వాహకులు
- ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ పైన అధికారులు చర్యలు తీసుకోవాలి స్థానికులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు కూలింది. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్ షిప్ రోడ్ నెంబర్ 13లో

మిగతా2 లో..

# 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం




(మొదటి పేజీ తరువాయి)

మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎస్సై లచ్చన్న, సిబ్బంది లతో కలిసి ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా సుమారు 15,00,000/- విలువైన 05 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగింది. అనంతరం అతన్ని విచారించగ ఇట్టి విత్తనాలు లిరజాక్, బైంసా, జానీ, మందమర్రిలి అనేవారి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిననని అట్టి పత్తి విత్తనాలు లిసొల్లు పెద్దయ్య ఏ సురేష్‌లి అక్రమంగా రవాణా చేసి నాకు అందచేసినాడు అని ఇట్టి పత్తి విత్తనాలు అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై నిల్వ ఉంచనని తెలిపాడు. లి5 క్వింటాళ్ల లలో సూరం దిలీప్ మరియు కల్లూరి వెంకటేశంలి లకు కూడా భాగం కలదు . ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

**లిస్వాధీన చేసుకొన్న వాటి వివరాలు..**

- 05 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు, వాటి విలువ 15,00,000/- నగదు, 01 ఫోన్

- తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ పత్తి విత్తనాలను స్వాదీన పర్చుకొని, నిందితున్ని నేన్నాల్ పోలీస్ వారికి అప్పగించడం జరిగింది. రైతులను నమ్మించి మోసం నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని. ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ మూ తెలిపారు.

## టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర మహాసభల వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించగా ఆ వెబ్సైట్ను శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాల యంలో ప్రారంభించారు. మహాసభల సందర్భంగా వివిధ మాధ్యమాల్లో సభల విజయవంతానికి సంబం ధించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జర్నలిస్టు మహాసభల ను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గస్థాయిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కొత్తగూడెం లో పెద్ద ఎత్తున ఒక సెమినార్ నిర్వహించడంతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలన్నింటినీ ఎప్పటికప్పుడు వెబ్సైట్లో అప్డేట్ చేస్తారు. ఈ వెబ్సైట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రామనారాయణ, టి యు డబ్ల్యు జె ఐజేయు ఖమ్మం



జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఖదీర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జిల్లా ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు , కనకం సైదులు , జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు ,భూపాల్ , యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు , చెరుకుపల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎస్.కె మొహిద్దిన్, నామ పురుషోత్తం , జనార్ధన చారి, తాళ్లూరి మురళీకృష్ణ, మేడి రమేష్ ,ఆనంద్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన గొర్రెలు స్కాం కేసును పూర్తి విచారణ చేపట్టండి...

**- అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ ...**



**ఖమ్మం/తల్లాడ జూన్ 1 (అక్షరంన్యూస్):** గత ప్రభుత్వం కురుమ యాదవుల సంక్షేమం కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లే చేపట్టి కురుమ యాదవులను మోసం చేసి గత ప్రభుత్వాధికార పార్టీ నాయకులు, అధికారులు, దళారులతో కుమ్మక్కై గొర్రెల పంపిణీ చేయకు నన్ను చేసినట్లుగా వెబ్ సైట్ లో చూపించి భారీ ఎత్తున స్కా%శీ% చేసిన వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, కురుమ యాదవలకు న్యాయం చేయాలని డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ
మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు.

శనివారం నాడు పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్ సి డి సి పథకాన్ని కెసిఆర్ దారి మళ్లించి గొర్రెల పంపిణీ పథకాన్ని చేపట్టి, రాష్ట్రంలోని ప్రతి యాదవునికి ఇస్తానని మాట ఇచ్చి చివరకు 50 లక్షల మంది ఉన్న కురుమ యాదవులకు గాను కేవలం 7 లక్షల మందిని గుర్తించి అందులో కూడా కేవలం 3 లక్షల మందికి ఇచ్చి చేతులు కలుపుకొని, వాటిలో కూడా లబ్ధిదారులకు ఇచ్చినట్లుగా అధికార వెబ్ సైట్ లో చూపించి రకరకాల వాహనాలతో పంపిణీ జరిగినట్లుగా చూపించి కురుమ యాదవుల ఈరోజు పత్రికలలో 700 కోట్ల రూపాయలు డబ్బులు ను అక్రమం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపినట్లు పత్రికలలో వచ్చింది . నాటి అధికార పార్టీకి మంత్రుల పేషికి చెందిన అధికారులు అనధికారులు ఈ స్కాం లో పాలుపంచుకున్నారని, ఇప్పటివరకు కేవలం కొద్ది మందిని మాత్రమే అదుపులో తీసుకున్నారని, ముఖ్యంగా కీలక పాత్ర పోషించిన ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్ ను ఇంకా అరెస్టు చేయలేదని, అతనిని విచారించినట్లయితే గత ప్రభుత్వపు బడా నాయకులు ప్రమేయం బయటపడుతుందని, అతని ఇతర దేశాలకు పంపించడం జరిగిందని,ఈ కేసును ఇప్పుడు అదుపులోకి తీసుకున్న వారితో మాత్రమే పూర్తి చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నవని, పూర్తిస్థాయిలో నిష్పక్షికంగా జరపాలని, దీనిలో భాగస్వాములైన ఎంత పెద్దవారినైనా, విడిచిపెట్టకూడదని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కురుమ యాదవుల ఆందోళన చేపడతామని మల్లి బాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, జిల్లా యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిలో అవినీతి ఆగేనా..?

లక్షల రూపాయల్లో అవినీతి జరుగుతున్నప్పటికి, రికవరీ చేయడంలో అలసత్వం వహిస్తుండటంతో కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా అధికారుల తీరు మారిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఉపాధిహామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్న వారిని గుర్తించి, వారిని సస్పెండ్ చేయాలనీ, అవినీతికి పాల్పడిన ఉపాధిహామీ సొమ్మును రికవరీ చేయాలనీ, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, అవినీతిని వెలికితీయాలని ప్రజలు, ఉపాధికూలీలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



## కూలిన భవనం !

శనివారం నిర్మాణంలో ఉన్న భారీ భవనం కూలింది. భవనం తాలూకు నిర్మాణ సామాగ్రి 11 కేవీ విద్యుత్తు స్తంభాలు, తీగల సమీపంలో పడ్డాయి. కాస్త అటు ఇటు అయినా ప్రమాదం చాలా తీవ్రంగా ఉండేదని స్థానికులు ఆందోళనచెందుతున్నారు. ఆర్ఆర్ మాల్ పేరిట ఈ నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ఓ వ్యక్తి ఇదే కన్స్ట్రక్షన్లో ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు అది మరవక ముందే మూడో ఫ్లోర్ ప్రస్తుతం నిర్మాణం జరుగుతుంది. ఈ ఫ్లోర్ లోని కొంత భాగమే కూలింది. నిర్మాణంలో ఉండగానే అకస్మాత్తుగా కొంత భాగం కూలడంతో స్థానికులు భయాందోళలనకు గురయ్యారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు మండిపడుతున్నారు. తీవ్రత ఇంకా ఎక్కువగా ఉంటుందేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## బాబోయ్ కల్తీనూనే.. !



నూనె విక్రయించేందుకు వచ్చిన కొందరు వ్యక్తులను కాలనీ ప్రజలు అడ్డుకుని వెనక్కి పంపినట్లు తెలుస్తుంది. దీనితో ఈ వ్యవహారం బట్టబయలు కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. జిల్లా అధికారుల నిఘా లేకపోవడంతో కొందరు వ్యక్తులు బడాబాబుల అండదండలతో ఈ తతంగం జరుపుతున్నారని ప్రజలు అంటున్నారు. జిల్లా అధికారి ఫుడ్ ఆఫీసర్ ను చరవాణి ద్వారా వివరణ కొరకు అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యక్తులపై కటినమైన చర్యలు తీసుకోని ఇలాంటి కల్తీ నూనే తయారు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ ప్రజలు,అధికారులను కోరుతున్నారు.

## ఉత్తమ ఉద్యోగులు వీరే..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 01 అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు, ఏపీఏ ఏరియా ఇంచార్జీ జీ.ఎం బి.సత్యనారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి 1 నుండి డిప్యూటీ మేనేజర్ డి.రాములు, ఏఎల్ పి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రఘువంశీ లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి 2 నుండి ఎక్స్ ప్లోసివ్ క్యారియర్ ఎన్. అమరేందర్ రెడ్డి, ఏ ఎల్ పి గని నుండి మల్టీ జాబ్ వర్కర్ టి. విజయ్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణమునందు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్టుల జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్01 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టుల జన్మదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నమస్తే తెలంగాణా స్టాఫ్ రిపోర్టర్ అంకరి ప్రకాశ్, సూర్య దినపత్రిక రిపోర్టర్ సాబీర్ పాషా ఇరువురి జన్మదినం ఒక్కటే రోజున రావడం పట్ల పలువురు జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాతో వారిని సన్మానించారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, జర్నలిజంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్టులు ఎర్రోజు వేణుగోపాల్, బెజ్జంకి నరేష్, పులిపాక రామక్రిష్ణ, పోగుల విజయ్ కుమార్, నాగిశెట్టి శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, కుమార్, తూర్పాటి శ్రీనివాస్, ప్రభాకర్, శఖీల్, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 01(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన భూనాద్రి లక్ష్మీ (40) అనే మహిళ పాము కాటుతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త భూనాద్రి వెంకటస్వామి వంగర పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ నెల 30 న రాత్రి ఇంట్లో ఉక్కబోతగా ఉండటంతో వెంకటయ్య, భార్య లక్ష్మీ, కూతురు పూజిత బయట గద్దెలపై పడుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత లక్ష్మి ఎడమ చెవి కింద ఏదో కుట్టిందిన నిద్రలేచి అరిచింది. ఆమె అరుపులకు చుట్టు పక్కల వారు వచ్చి చూడగా కొంత దూరంలో నాగుపాము కనిపించింది. చికిత్స నిమిత్తం లక్ష్మీని మండలంలోని ములుకనూరులో గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితిలోకి చేరడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం వరంగల్ వెళ్లమని చెప్పారు. అక్కడ నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# పాఠశాలల ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు





**ఖమ్మం/ తల్లాడ జూన్ 1 (అక్షరంన్యూస్):** శనివారం ఏన్కూరు కాంప్లెక్స్ కు సంబంధించిన పాఠశాలలకు పంపిణీకి సిద్ధమవుతున్న దుస్తులను ఏన్కూరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కూరాకుల సైదయ్య విద్యార్థుల దుస్తులను కుడుతున్న కేంద్రానికి వెళ్లి పరిశీలించారు. దాదాపు అన్ని పాఠశాలల దుస్తులు కుట్టడం పూర్తి కావస్తుందని తెలిపారు. పాఠశాల ప్రారంభం నాటికి దుస్తులు పాఠశాలకు అందుతాయని అన్నారు. వీరి వెంట అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాఘవరావు, పుల్లయ్య, సి ఆర్ పి కృష్ణ ప్రసాద్, టైలర్ దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రేడ్‌ల పంపిణి

**- ఘనంగా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి జన్మదిన వేడుకలు**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/జూన్ 1 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున బీసీ ఉద్యమ రాష్ట్ర నేత పర్శ హన్మాండ్లు జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు, పర్శ హన్మాండ్లు జన్మదినం సందర్భంగా మా అనాధ వృద్ధాశ్రమం లోవృద్ధులకు పండ్లు,బ్రేడ్స్ పాకెట్స్ పంపిణిచేసి,ఈ సందర్భంగా బీసీనాయకులు బట్టుప్రవీణ్,పెరిమెల్లిరమేష్,ఎలుకరాజు లుమాట్లాడుతూ ముందుగా పర్శ హన్మాండ్లు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, బీసీ మరియు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం గత మూడు దశబ్దాలుగా ఉద్యమిస్తున్న నాయకుడు పర్శ హన్మాండ్లు అని అన్నారు, బడుగుల కోసం పర్శ హన్మాండ్లు అనేక త్యాగాలు చేశారని రెండు సార్లు జైలు జీవితం గడిపిన చరిత్ర కూడా ఆయనకే దక్కుతదని అన్నారు, మంచికి మారుపేరు అని



ఆపదలో ఆదుకునే తత్వమున్న హన్మాండ్లన్న ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు, నాయకులు బట్టు ప్రవీణ్, నరేష్ చారి, ఎలుక రాజు, కడారి మహేష్, పెరిమెల్లి రమేష్, సురేష్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం లభ్యం

**జవహర్ నగర్, అక్షరంన్యూస్ :** అనుమానాస్పద స్థితిలో ఉన్నా మహిళ మృతదేహం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లభ్యమైంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గూడేలుగు చెన్నమ్మ తనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని ఆమె చిన్న కుమార్తె, జ్యోతి (20) వృత్తిరీత్యా కూలి పని చేస్తుందని, ఆమె మద్యానికి బానిస అవడంతో మొదటి భర్త శివ విడిచిపెట్టాడు. రెండవ భర్తగా మహేష్ని వివాహం చేసుకుంది. నెల రోజుల క్రితం మహేష్ ఆమెను కార్మికనగర్‌లోని తల్లిగారి ఇంటికి పంపించాడు. జ్యోతికి తీవ్రమైన మద్యపాన సమస్య ఉందని కల్లు, మద్య పానీయం క్రమం తప్పకుండా తీసుకుంటుందని తెలిపారు. శనివారం జ్యోతి పనికి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి బయలుదేరి



తిరిగి రాలేదని, ఆదివారం మధ్యాహ్నాం జ్యోతి మినీ డంపింగ్ యార్డు మరియు సబ్‌స్టేషన్ సమీపంలో, కొన్ని పెద్ద చెట్ల మధ్య చనిపోయి పడి ఉందని తెలిపారు. ఫిర్యాదుదారు, ఆమె పెద్ద కుమార్తె గోవిందమ్మ సంఘటనా స్థలానికి వెళ్లగా, జ్యోతి మృతదేహాన్ని పోలీసులు గాంధీ ఆస్పత్రికి



తరలించినట్లు గుర్తించారు. మృతురాలిది హత్యనా, ఆత్మహత్యనా అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# శంకరపట్నానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సాగర్**

**శంకరపట్నం/కరీంనగర్/ జూన్1 (అక్షరం న్యూస్ ):** శంకరపట్నం మండలంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలానికి జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు వినతి పత్రాలు అందించిన పట్టించుకోని పాలకులు అని విమర్శించారు. మండలంలో 24 గ్రామాలలో నిరుపేద విద్యార్థులు పదవ తరగతి చదివి ఉన్నత చదువులకు



దూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకొని మండలానికి జూనియర్ కళాశాల మరియు గురుకుల హాస్టల్ మంజూరు చేయాలని కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయం..

**- దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా కూటమికి మద్దతు ..**

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**



ఖమ్మం/ వైరా జూన్ 1 (అక్షరంన్యూస్) దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఇండియా ఓటమికి మద్దతు ఇచ్చామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సమావేశం స్థానిక బోడెపూడి భవనంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. దేశంలో అన్ని రంగాల ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారించాలని, రైతులకు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించాలని భారత దేశంలో మరో స్వతంత్ర పోరాటం కనివిని ఎరుగని రీతిలో ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున సంవత్సరం కాలం పాటు రైతు ఉద్యమం జరిగిందని అన్నారు. రైతు ఉద్యమ ఫలితంగా బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంతవరకు అమలు చేయలేదని ఖండించారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరుగుతుందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాల్సిన దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కారుచౌకగా కట్టబెడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను వలన అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, ఇండియన్ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని సిపిఎం పార్టీ దేశ ప్రజానికానికి పిలుపునివ్వడం జరిగిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇండియా కుటమికి మద్దతు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, మల్లెంపాటి రామారావు, మండల కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, సంక్రాంతి నరసయ్య, గుమ్మా నరసింహారావు, గుడిమెట్ల మోహన్ రావు రాచబంటి బత్తీరన్న తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా కౌలు రైతులకు భరోసా ఇవ్వాలి

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**- జూన్ 19 న తల్లాడ లో కౌలు రైతులు రాష్ట్ర సదస్సు..**



**ఖమ్మం/తల్లాడ జూన్ 1 (అక్షరంన్యూస్):** తల్లాడ:- ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు భరోసా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తల్లాడ మండలం కేశ్వపురం గ్రామం లో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల మానిఫెస్ట్ లో కాంగ్రెస్ పార్టీ పట్టాదారు కల్గిన రైతులతో ఎలాంటి సంబంధం లేకుండా కౌలు రైతులకు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి నేడు భూమి యాజమాన్యం నుంచి బాండ్ లీగల్ ఆఫ్టవిట్ ఉంటే నే కౌలు రైతులకు భరోసా ఇస్తామని మాట మార్చటం మోస పూర్తి చర్య అన్నారు, కౌలు రైతుల సమస్యలు పై సమగ్ర విధానం రూపొందించాలి అని అందుకు తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 19 న తల్లాడ మండల కేంద్రము లో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుంది అని వందలాది మంది కౌలు రైతులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు, వ్యవసాయ రంగం లో అభివృద్ధి కుంటుపడుతుంది అని కార్పొరేట్, భారీ వ్యవసాయ అయితే తప్ప సన్న చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు వ్యవసాయం మిగులు కంటే అప్పులు పెరిగి వ్యవసాయ రంగం నుంచి పూర్తిగా వైదోలింగే పరిస్థితి నెలకొంది అని అన్నారు, కౌలు రైతులకు 2011 ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలని అందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు గ్రామ సభలు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి అని, పంట విక్రయం లో కౌలు గుర్తింపు కార్డులు అర్హత పత్రాలగా పరిగణనలోకి తీసుకోవాలి అని అన్నారు రాష్ట్ర కౌలు రైతులు సదస్సు కు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, కార్యదర్శి తీగల సాగర్, కౌలు రైతుల రాష్ట్ర కన్వీనర్ వి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంతు రాంబాబు, మాదినేని రమేష్, తాతా భాస్కర్ రావు శీలం పకరిమ్మ తదితరులు పాల్గొంటున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, ఐనాల రామలింగేశ్వరరావు, మన్నేపల్లి రామారావు నారికొండ అమరేంద్ర, ఆదినారాయణ,రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిపై చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తున్నాం..

**- ప్రజాదరణను ఓర్వలేకనే ఈ పసలేని ఆరోపణలు..**

**- ప్రజాక్షేత్రంలో వచ్చి మాట్లాడాలని సూచన..**

**- సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.పిడమర్తి.రవి.**

**వక్కలగడ్డ.చంద్రశేఖర్**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 1 (అక్షరంన్యూస్):** తెలంగాణ ప్రజాబందువు, అందరివాడు పొంగులేటి శ్రీనాన్న పై ఇటీవల కొందరు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారు. శ్రీనన్న అంటేనే కుల,మతాల రహితంగా అందరినీ ఆదరించి,కుటుంబంలో ఒక సభ్యునిగా గౌరవించే వ్యక్తి అని అన్నారు.ఆయనకు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని కొందరు కోవర్టులు,తల్లిపాలు తాగి, రొమ్ముగుద్దె చిల్లర నాయకులు, ఫేక్ పేర్లతో, కొన్ని కులాలపేర్లు పెట్టి, శ్రీనన్నను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు.ఆయన ఎటువంటివారు, ఆయన వ్యక్తిత్వం తెలిసినవారందరికీ తెలుసునని అన్నారు.అన్నా అంటే నేను ఉన్నాను అని పలికే మహెూన్నతమైన,ఆపదలో ఆపద్భాందవుడుగా ఉన్న వ్యక్తిపై నీచపు ఆరోపణలు మానుకోవాలని తెలిపినారు. శ్రీనన్న పై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ, దమ్ము, ధైర్యం ఉంటే, పబ్లిక్ గా వచ్చి వారు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,నోరును అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.వారిపై లీగల్ గా చర్యలు తీసుకొనే విధంగా వచ్చే వరకు తెచ్చుకోవద్దని,ఇటువంటి ఆరోపణలు పుణారావృతం కాకుండా సూచుకోవాలని వారిని కోరారు.

## కన్నుల పండుగగా హనుమాన్ జయంతి వేడుకలు



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ రామ భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు వకులాభరణం నరసింహా స్వామి చే స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు,శివాలయంలో అభిషేకాలు నిర్వహించారు.శ్రీశ్రీశ్రీ హరి మౌన స్వామి రోటీ గూడా గారి ఆధ్వర్యంలో అష్టాదశ (18)కుండములచే యజ్ఞాలను నిర్వహించారు.గీత భక్తుల చే గీతాపారయణం నిర్వహించారు. ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.హనుమాన్ జయంతి ముగింపు సందర్భంగా పలువురు ఆంజనేయ స్వామి భక్తులు మాల విరమణ చేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కి సహకరించిన వారిని స్వామి వారి చిత్ర పటం తో పాటు శాలువాలతో సన్మానించారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,గంద్ర శ్రీకాంత్ రావు,సాగాని శ్రీనివాస్, సంకోజు నరేష్,గుమ్ముల సతీష్,కస్తూరి తిరుమల్లేష్,గుమ్ముల అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు

**- ఎస్. ఐ. శ్రీకాంత్**



**మద్నూర్ /జూన్ 01(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ స్థానిక ఎస్. ఐ శ్రీకాంత్ పర్టీలెజర్ (మందుల ) షాపులను తనిఖీ చేయడం జరిగింది. శనివారం రోజున ఎస్. ఐ. శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి మద్నూర్, మెనూర్, పెద్ద ఎక్లరా గ్రామాలలో ఉన్నటువంటి ఫర్టిలెజర్, పేష్టిసైడ్ మరియు సీడ్స్ షాపులకు వెళ్లి గోదాములను పర్శిలించడం %ాతీశీసబష్ం%. ఎస్. ఐ. శ్రీకాంత్ దుకాణ యజమానులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. దుకాణ యజమానులకు వ్యవసాయ రైతులకు నాణ్యమైన మంచి కంపెనీకి చెందిన విత్తనాలను అమ్మాలని కోరారు. ఎవరైనా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై చట్టపరమైన చర్యలు తీస్కొని జెలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రైతన్నలకు మోసం చేసిన ఎంతటి వారైనా వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి షాపు యజమానులకు ప్రింట్ రేటు కంటే ఎక్కువగా అమ్మిన, వారికి రసీదు కచ్చితంగా ఇవ్వాలని కోరారు. లేని యెడల షాపు లైసెన్స్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సహకార సంఘాలకు 6 నుండి 19 వరకు ఎన్నికలు

**ఖమ్మం/ తల్లాడ జూన్ 1 (అక్షరంన్యూస్):** రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం జిల్లా లోని వివిధ సహకార సంఘాలకు ఈ నెల 6 నుండి 19 వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 3 మత్స్య, 1లేబర్ కాంట్రాక్టు, 3 కల్లు గీత సహకార, 1 గొర్రెల సంఘాలకు ఎన్నికలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. మిగిలిన సంఘాల ఎన్నికలను దశలవారీగా నిర్ణీత గడువు లోపల నిర్వహించనున్నట్లు. ఆ ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నకల కోసం తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం కమిటీ గడువు పూర్తి అవుతున్న సంఘాల వారు 60 రోజుల ముందు ఎన్నికల ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథార్టికి గాని, జిల్లా సహకారఅధికారి కి గాని సమర్పించాలని ఆయన వెల్లడించారు.